354)తోడి

ప॥ ఎదురు మాటలాడితి నీకు యీతప్పులు లోగొను నీవు । వదరగదగదు నీకు పంతములిచ్చితి గావగదే ॥

చ॥ మునుపే నేవిన్నవించితిని విన నవధరించితివి నీవు । వెనకవేసుకో శరణు చొచ్చితిని విడువకు నన్ననుచు ।
నను జూచి దేహి యంటే నాస్తియనరాదు నీకు । ఘనయాచకుడను నేను కడుదాతవు నీవు ॥

చ। వెదకి నిను వేడుకొంటిని విచ్చేసితివి మాయింటికి । వదలదగదు నీభక్తియొసగు నీవాడను పాయకుమనుచు ।
పదిలంబుగ మొక్కినచేతులు బలిమి గోయరాదు । యిదివో బంటను నేను యేలినవాడవు నీవు ॥

చ॥ మరిగి నీముద్రలు మోచితిని మన్నించితి విటు నను నీవు । కరుణతోడ నాయపరాధంబులు కడపు కావుమనుచు ।